జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం | 29 | జనవరి | 2025 ◆ పేజీలు : 6




# శభాష్ త్రిష...

2 లో..

అది కౌలాలంపూర్ లోని బయుమాస్ ఓవల్ స్టేడియం అండర్ 19 మహిళల టీ20 ప్రపంచకప్ లో భాగంగా భారత మహిళా జట్టు స్కాట్లాండ్ తో తలపడుతుంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ మహిళా జట్టు తరుపున ఓ యువ క్రికెటర్ బరిలో చెలరిగింది .కేవలం 59 బంతుల్లో 13 ఫోర్లు, 4 సిక్స్ లతో 110 పరుగులు చేసి టీ 20 ప్రపంచకప్ చరిత్రలో సెంచరీ చేసిన తొలి ఉమెన్ క్రికెటర్ గా రికార్డుల్లోకి ఎక్కింది. **ఆమె భద్రాచల పట్టణానికి చెందిన గొంగడి త్రిష. ఈ నేపథ్యంలో భద్రాద్రి నుంచి అంచలంచెలుగా ఎదిగి భారత మహిళా క్రికెట్ జట్టు తరపున నూతన చరిత్ర సృష్టించిన యువ మహిళా క్రికెటర్ గొంగడి త్రిషపై ప్రజాజ్యోతి ప్రత్యేక కథనం.......**




## కోట్ల రూపాయిల నిర్మాణం ...

# అస్తవ్యస్తం..?

2 లో..

- బీటలు బారిన జెవిఆర్ ఓసి 2 అనుబంధ బంకర్
- కన్వే బెల్ట్ సరఫరాలో పలు సాంకేతిక సమస్యలు
- 400 కోట్ల బడ్జెట్ పై పలు అనుమానాలు
- డంప్ ను తొలగించ లేకపోయినా బలమైన ఇంజనీరింగ్ వ్యవస్థ
- ఈ వ్యవహారంపై ప్రజాజ్యోతి పరిశీలనాత్మక కథనాలు



# సత్రం ఫర్ సేల్

**ఆర్యవైశ్య అన్నదాన సత్రాన్ని క్రమబద్ధీకరణ చేసుకునేందుకు ప్రబుద్ధుల ప్రయత్నాలు**

**ఎండోమెంట్ అధికారులు ఏం చేస్తున్నట్లో**

**విరాళాలతో వెలసిన సత్రం సొంతం చేసుకునేందుకుజివో 76 ప్రకారం దరఖాస్తు**

**ఈ తతంగమంతా సత్రంలో సడేమీయాల సంగతేనా.?**

*లక్ష్మీదేవి పల్లి / కొత్తగూడెం జనవరి 28 ప్రజాజ్యోతి :*

'' సత్రం ఫర్ సేల్ '' అరే ఇదేంటి అనుకుంటున్నారా అవునండి బాబు ఇది నిజం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆధ్యాత్మికాన్ని పెంపొందించేం దుకు కొందరు లక్షలాది రూపాయల విరాళాలు ఇచ్చి ఏర్పరచుకున్న కొత్తగూడెంలోని ఆర్యవైశ్య అన్నదాన సత్రం ప్రస్తుతం చిక్కుల్లో పడింది. విధి విధానాలు అలనా పాలన కొరవడంతో సత్రంలో ప్రబుద్ధులు ఇష్ట రాజ్యంగా వ్యవహరిస్తున్నారు. సత్రంలో అనుసరించాల్సిన నియమ నిబంధనలను తుంగలో తొక్కి ఏకంగా సత్రానికి వచ్చే సొమ్మును మింగాలని కొందరు ప్రబుద్ధులు ప్రయత్నాలు చేస్తున్నారు. కోట్ల రూపాయలు ఆదాయాన్ని సమకూరుస్తున్న ఈ సత్రానికి కొత్త గూడెం నుండి కొందరు ప్రముఖ వ్యాపారస్తులే సూత్రధారులుగా మారారు. సత్రంలో సడే మీయా లాగా సత్రానికి సమకూరుస్తున్న నిధులు సత్రం నిర్వహణ కోసం పెడుతున్న ఖర్చులకు

మిగతా 2 లో...



## ఇల్లందు మున్సిపాలిటీలో...

6 లో..

# మూడు ఎకరాల భూమి స్వాహా..

- ఆక్రమణకు పాల్పడిన విద్యాసంస్థ యజమాని
- యధేచ్ఛగా నిర్మిస్తున్న బహుళ అంతస్తులు
- చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు
- మధ్యవర్తిగా వ్యవహరిస్తున్న ఇంటిలిజెన్స్ కానిస్టేబుల్
- ఉన్నత స్థాయి అధికారుల దీవెనలున్నాయంటూ ప్రగల్భాలు
- ఈ వ్యవహారంపై కన్నెర్ర చేసిన స్థానిక ఎమ్మెల్యే

ఇల్లందు మునిసిపాలిటీలోని 14 నెంబర్ బస్తి 15వ వార్డు సుమారు 3 కరాల భూమి కబ్జాకు గురైంది. ఓ విద్యా సంస్థ అధినేతతో పాటు కొందరు సంయుక్తంగా కలిసి ఈ వ్యవహారం చేసినట్లు తెలుస్తుంది. భూమిని ఆక్రమణ చేయ్యడమే కాకుండా , అందులో అనుమతి లేని బహుళ నిర్మాణాలు సైతం చేస్తున్నారు. ఈ భాగోతమంతా సంబంధిత అధికారుల కళ్ల ఎదుటే జరుగుతున్న ఏం తెలియనట్టు వ్యవ హరించడంపై పలు అనుమానాలు కలుగు తున్నాయి. మున్సిపాలిటీ అధికారులు నామ మాత్రంగా ఓ నోటీసు జారీ చేసినా.. ముఖ్య పాత్ర వహించాల్సిన రెవిన్యూ శాఖ మాత్రం రాయబారాలతతో బిజి అయినట్టు సమాచారం. ఈ ఫుల్ ఎపిసోడ్ లో మధ్య వర్తిత్వానికి మొదటి నుండి కీలకంగా ఉన్న ఇంటిలిజెన్స్ కానిస్టేబుల్ మాత్రం '' నన్నే'' వ్వరు ఏ'మియ' చేయ్యలేరంటూ సవాల్ విసురుతూ.. పై స్థాయిలో మా అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయంటూ.. ఎంతటి అవినీతికైనా సహకరిస్తానంటూ సంబంధిత అవవినీతిపరులకు హామీ ఇస్తున్నట్లు వినికిడి.

◆ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రజాజ్యోతి

# సత్రం ఫర్ సేల్

(మొదటి పేజీ తరువాయి...)



లెక్కలు చెప్పకుండా తప్పించుకుని తిరుగుతున్నారు. గతంలో సత్రం విధివిధానాలు సత్రానికి వస్తున్న ఆదాయం వ్యయాల విషయాలను బాహాటంగా తెలియజేసేందుకు సత్రానికి సంబంధించిన కమిటీ ఎన్నికలు నిర్వహించి కమిటీని ఏర్పాటు చేసి ఆ కమిటీ సమక్షంలో సత్రం లెక్కలు ఆదాయము ఖర్చులు వివరాలతో కూడిన లెక్కలు చెప్పేవారు. 2012 సంవత్సరం తర్వాత ఇంత వరకు సత్రానికి సంబంధించిన కమిటీ ఎన్నికలే జరగకపోవడం వెనక పలు అనుమానాలు తావిస్తున్నాయి.

### సత్రం లావాదేవీలన్నీ ఈ త్రిమూర్తులే...

నాటి నుంచి నేటి వరకు జరుగుతున్న అనేక కార్యక్రమాలకు సత్రం నిర్వహకుల్లో ఈ త్రిమూర్తుల పాత్ర ఎక్కువగా ఉంటుందని ప్రజలు చెప్పుకుంటున్నారు సత్రానికి సంబంధించిన అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు సత్రం నిధులు వారి వారి సొంత స్వలాభం కోసం వినియోగిస్తున్నారని వినికిడి. వీరు వినయోగిస్తున్న నిధులు, ఖర్చు పెడుతున్న లెక్కలు చెప్పాల్సిన కమిటీ సభ్యులు లేకపోవడమే వీరి వ్యవహారం మూడు పూవులు ఆరు కాయలుగా మారింది. గతంలో సత్రంలో నిర్వహిస్తున్న వ్యవహారాలపై సాక్షాత్తు ఎండోమెంట్ అధికారులు వచ్చి సత్రానికి సంబంధించిన వ్యవహారాలన్నీ ఎండోమెంట్ వారికే చెందుతుందని సత్రం వ్యవహారాల్లో కమిటీ సభ్యులు ఎవరూ జోక్యం చేసుకోకూడదని హెచ్చరించిన సందర్భాలు లేకపోలేదు. అనుమతి లేకుండా సత్రం కోసం బహుళ అంతస్థుల నిర్మాణాలు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలు చేపట్టిన వారిపై ఎండోమెంట్ అధికారులు నోటీస్ ఇచ్చి హెచ్చరించినప్పటికీ ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపో వడం వల్ల పెద్దపెద్ద ఆరోపణలు వినిపిస్తున్నాయి. షాపింగ్ కాంప్లెక్స్ ద్వారా వచ్చే కోట్లాది రూపాయల ఆదాయం పక్కదారి పట్టిస్తూ వారి అనుచర గణానికి వ్యాపార నిమిత్తం ఎలాంటి వడ్డీ లేకుండా ఇచ్చిన సందర్భాలు కూడా లేకపోలేదు. సత్రంలోని ధనం దాచిన వారికి తెలుసు.. ఖర్చు లెక్కలు రాసిన వారికి తెలుసు అనే చందంగా సత్రం లో నిత్యం జరుగుతున్న వ్యవహార శైలి చూస్తుంటే కోట్లాది రూపాయలు పక్కదారి పట్టినట్లు సాక్షాలు కూడా లేకపోలేదు.

### సత్రం సొమ్ము ఒకరిది సోకు ఒకరిది....

కొత్తగూడెంలో ఆనాడు ఎంతో పేరుగాంచిన ఆర్యవైశ్య అన్నదాన సత్రాన్ని నిర్మాణం జరిగే క్రమంలో స్థలదాత కొండపల్లి వాస్తవ్యులు కపిలవాయి సీతయ్య 1933 సంవత్సరంలో సుమారు ఎకరం భూమి విరాళంగా ఇచ్చారు అయితే ఆ సత్రం 1956 సంవత్సరంలో హైదరాబాద్ వారి గెజిట్ అయినది ఆ తర్వాత ఎండోమెంట్ అధికారుల నిర్వహణలో జరగాలి దీంతో పాటు సత్రానికి సంబంధించిన ఖర్చులు ఆదాయము వ్యయాల నిర్వహణపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి ఆ కమిటీని ఎన్నికలు ద్వారా ఎన్నుకొని సర్వ సభ్య సమావేశాలను నిర్వహించి ఖర్చులు వివరాలను ఎన్నుకోబడిన కమిటీ సభ్యులకు తెలపాల్సి ఉంది. అయితే ఈతంగమంతా 2013 సంవత్సరం వరకే కొనసాగింది ఆ తర్వాత నుంచి ఇప్పటివరకు కమిటీ సభ్యులు ఎన్నుకునేందుకు ఎన్నికలు కూడా జరపని పరిస్థితి నెలకొంది. బయట ఇతర భక్తుల నుంచి లక్షలాది రూపాయల విరాళాలు సత్రానికి సంబంధించి ఏర్పాటు చేసిన సముదాయాల్లో షాపింగ్ కాంప్లెక్స్ ల అద్దె రూపంలో వస్తున్న డబ్బులు సంబంధిత వాటికి లెక్కలు చెప్పకుండా తప్పించుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### ఆర్యవైశ్య సత్రానికి క్రమబద్ధీకరణ పట్టాఎందుకో మరి...?

ఆర్యవైశ్య సత్రానికి ప్రభుత్వపరంగా జీవో నెంబర్ 76 ప్రకారం క్రమబద్రీకరణ పట్టా పొందేందుకు కొత్తగూడెం పట్టణంలోని ప్రముఖ వ్యాపారులు ప్రయత్నాలు చే సినట్లు తెలిసింది. గుట్టు చప్పుడు కాకుండా సత్రానికి క్రమబద్ధీకరణ పట్టా తీసుకొని సొంతం చేసుకునేందుకా ....? సత్రాన్ని పరిరక్షించేందుకా ఎండోమెంట్ అధికారులే దృష్టి సారించాలి. గతంలో ఇదే ఎండోమెంట్ డిప్యూటీ కమిషనర్ టి శ్రీకాంత్ రావు హెచ్చరిస్తూ కొత్తగూడెంలోని పలు పలు సత్రాలను సంబంధించిన భూములను పరిశీలించి ఆర్యవైశ్య సత్రంలో చేపడుతున్న నిర్మాణాలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు నివేదికలు సమర్పించకుండా అనుమతి లేకుండా ఎటువంటి నిర్మాణాలు చేపట్టిన సహించేది లేదని హెచ్చరించడం జరిగింది. సంబంధిత బాధ్యుల పై నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. అయినప్పటికీ ఎండోమెంట్ వారి నిర్వహణ లేకుండా స్వార్థ ప్రయోజనాల కోసం కొందరు పట్టణంలోని ప్రముఖ వ్యాపారస్తులు సత్రాన్ని సొంతం చేసుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేసినట్టు తెలిసింది. ఇప్పటికైనా సంబంధిత ఎండోమెంట్ అధికారులు ఆర్యవైశ్య సత్రంలో జరుగుతున్న అక్రమాలపై దృష్టి సారించకపోతే భక్తులు విరాళాల రూపంలో సమర్పించిన లక్షల రూపాయలు దారిమల్లె పరిస్థితి కనబడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# శభాష్ త్రిష ...

*భద్రాచలం, జనవరి 28, (ప్రజాజ్యోతి):*

ప్రపంచకప్ లో తెలంగాణ అమ్మాయి గొంగడి త్రిష అదరగొట్టింది. మంగళవారం స్కాట్ లాండ్ తో జరిగిన సూపర్ సిక్స్ మ్యాచ్ లో కేవలం 53 బంతుల్లోనే అజేయ సెంచరీ సాధించి రికార్డును నెలకొల్పింది. ఉమెన్స్ అండర్–19 ప్రపంచ కప్ లో సెంచరీ సాధించిన తొలి ఉమెన్స్ క్రికెటర్ గా నిలిచింది. అదే సమయంలో బంతితోనూ రాణించి మూడు వికెట్లు పడగొట్టింది. మలేషియాలో జరుగుతున్న అండర్–19 వరల్డ్ కప్ సూపర్ సిక్స్ మ్యాచ్ లో స్కాట్ లాండ్ తో టీమిండియా తలపడింది. స్కాట్లాండ్ టాస్ గెలిచి ఫీల్డ్ ఎంచుకుంది. ఓపెనర్లు కమలిని, గొంగడి త్రిష చెలరేగి ఆడారు. ఓపెనర్లు కమలినీ, త్రిష గొంగాడి బౌండరీలతో స్కోర్ బోర్డును పరుగులెత్తించారు. పవర్ ప్లే ముగిసే సమయానికి భారత్ 67–0తో బలమైన స్కోరును సాధించింది. పది ఓవర్లు



ముగిసే వరకు భారత్ వికెట్ నష్టపోకుండా 104 పరుగులతో చేసింది.

### శ్రమకు దక్కిన ఫలితం

భద్రాచలం నుంచి సికింద్రాబాద్ వెళ్లింది మొదలు రెండేళ్ల క్రితం వరకు క్రికెట్ లో త్రిష ప్రయాణం ఎదురులేకుండా సాగింది. హైదరాబాద్ అండర్ –19 నుంచి భారత ఏ జట్టు వరకు ప్రయాణం సాఫీగా సాగింది. అయితే క్రికెట్ వరల్డ్ క్రేజీ టోర్నమెంట్ గా పేరున్న ఉమెన్ ఐపీఎల్ త్రిషకు కలిసి రాలేదు. ఈ టోర్నీ కోసం జరిగిన





వేలంలో త్రిషను తీసుకునేందుకు ఐపీఎల్ యాజమాన్యాలు ఆసక్తి చూపించలేదు. దీంతో టోర్నమెంట్ గెలుపు లో తాను ఒకరిగా ఉండడం కంటే మెరుగైన ప్రదర్శన చేయడమే మేలనే నిర్ణయానికి వచ్చింది. కఠోర సాధన చేసింది. దాని తాలూకూ ఫలితాలు గత ఏడాది జరిగిన అండర్ 19, టీ 20 ఏషియా కప్ టోర్నమెంట్ లో, ప్రస్తుతం జరుగుతున్న అండర్ 19 మహిళల టీ20 ప్రపంచకప్ లో కనిపించాయి.

# కోట్ల రూపాయిల నిర్మాణం అస్థవ్యస్థం ..?

*భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జనవరి 28 ప్రజాజ్యోతి*

**బొగ్గు తవ్వకాల కంపెనీ సింగరేణిలో వందల కోట్ల రూపాయల కట్టడం అస్థవ్యస్థమవుతుంది. ఆలోచన లేని నిర్మాణం, అనైతిక కేటాయింపు, మామూళ్ల మైకపు పర్యవేక్షణలో.. జరిగిన నిర్మాణం కనీసం నాలుగేళ్ల పాటు కూడా నిలువలేకుండ పోయేలా ఉంది. సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని సత్తుపల్లిలో జేవిఆర్ ఓసికి అనుసంధానంగా ఏర్పాటుచేసిన సి హెచ్ పి (కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్) లో నిర్మించిన గ్రౌండ్ లెవెల్ బంకర్ వినియోగంలోకి వచ్చి ఏడాది కాకముందే బీటలు బారుతోంది. ఓసి లోడింగ్ పాయింట్ నుండి సిహెచ్ పీ కి చేర వేసే కన్వేనింగ్ బెల్ట్ నిర్వహణకు రోజు వారి లక్షల రూపాయలు వెంచించాల్సి వస్తుంది. దీనికి బాధ్యత ఎవరు వహించాల్సింది.? అన్న ప్రశ్నలు ప్రస్తుతం ఉత్పన్నం అవుతున్నాయి అంటే.. ఈ వర్క్ టెండర్, కేటాయింపు, పనుల నిర్వహణ, పర్యవేక్షణ సమయంలో సింగరేణి అధికారులు ఎంతటి అనైతికతను ప్రదర్శించారో తేటతెల్లమవుతుంది. నాలుగు వందల కోట్లు అధికారిక దుర్వినియోగం, కైంకర్యం వెనుక ప్రజా జ్యోతి ప్రత్యేక కథనాలు.**

### సాంప్రదాయ కట్టడాన్ని కాదని...

సత్తుపల్లిలోని జెవిఆర్ఓసి 2 ఏర్పాటుకు అవసరమైన కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ నిర్మించేందుకు సింగరేణి



సిద్ధమైంది. అత్యధిక బొగ్గు నిక్షేపాలు కలిగి ఉన్నాయని ఈ ఓసి కి పేరు రావడంతో అదే స్థాయిలో అనుబంధ నిర్మాణాలు ఉండాలని యాజమాన్యం భావించింది. దీంతో సంస్థలో సాంప్రదాయంగా కొనసాగుతున్న కట్టడాన్ని కాదని.. కోల్ ఇండియా స్థాయిలో కోరికలు మలిచారు. అందుకై అప్పటికే జాతీయ బొగ్గు కంపెనీలలో అత్యధిక సక్సెస్ రేట్ కలిగి ఉన్న సమంత అనే భారీ నిర్మాణ రంగ సంస్థ తెరపైకి వచ్చింది. సింగరేణి అధికారుల అత్యాధునిక ఆలోచనకు ఆయువు పోసేలా నిర్మాణ బాధ్యతలు.., అనువుగా "బహుమతి" కట్టడాలు చేపట్టింది. జేవిఆర్ ఓసి 2 నుండి తవ్విన బొగ్గుని అక్కడి లోడింగ్ పాయింట్ నుండి నాలుగు కిలోమీటర్ల మేర కన్వేనింగ్ బెల్టు పై ప్రయాణం చేయించి.. గ్రౌండ్ లెవెల్ బంకర్ లో నిలువ ఉంచి.. అక్కడినుండి సైలో బంకర్ లోకి పంపించి రైలు బండిలో లోడింగ్ చేయడం ఈ ప్రాజెక్టు ప్రణాళిక. ఇందులో సివిల్ నిర్మాణాలతో పాటు, ఎలక్ట్రికల్, మెకానికల్ నిర్వహణలు కూడా అత్యధికంగా ఉన్నాయి. ఈ మొత్తానికి సింగరేణి, సమంత కలిసి అప్పటివరకు ప్రతిపాదించిన బడ్జెట్ 400 కోట్ల రూపాయలు.

### బలమైన ఇంజనీరింగ్ పునాదులు ..

సింగరేణి పునాదులు బలమైన ఇంజనీరింగ్ వ్యవస్థతో ఇమిడి ఉన్నాయి. సంస్థలో మొత్తంగా ఉన్న ఐదుగురు డైరెక్టర్లలో మూడు స్థానాలు ఇంజనీరింగ్ విభాగానివే. మొత్తం కంపెనీలో సుమారు 60 శాతం ఇంజనీర్ ఉద్యోగుల వాటాతో సంస్థ ముందుకు సాగుతుంది. ఇంజనీరింగ్ విభాగానికి ఇంతటి ఆవశ్యకత ఉన్న సంస్థలో ఒక సి హెచ్ పిని 400 కోట్ల రూపాయలతో నిర్మించాల్సిన అవసరం ఉందా అనేదే ప్రశ్న అందరిలోనూ మెదులుతుంది. అప్పటికే అక్కడి బొగ్గుకై 63 కిలోమీటర్ల ప్రత్యేక రైలు మార్గాన్ని 700 కోట్ల రూపాయలు వెంచించి ఏర్పాటు చేసుకున్న సింగరేణి మరో నాలుగు కిలోమీటర్ల గమ్యాన్ని చేరెందుకు సంకోచించింది. ఈ మార్గంలో ఓ డంప్ ఉందని కోర్రీలు పెట్టింది. ఇంతటి బలమైన ఆర్థిక, ఇంజనీరింగ్ సామర్థ్యం ఉన్న సింగరేణికి ఈ వాదన సబబు కాదని కొందరు నిపుణులు విమర్శిస్తున్నారు. అయితే బంకర్స్ కుంగిపాటు, కన్వే బెల్ట్ సిస్టం ద్వారా రోజువారి జరుగుతున్న నష్టం అంశంపై సింగరేణి యాజమాన్యం మౌనం వహించడం పట్ల పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఈ నిర్ణయం వల్ల ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణికి ఇప్పటికే జరిగిన, జరుగుతున్న, జరగబోయే నష్టం పైన లెక్కలు తేలాల్సి ఉంది.





### భారీ బడ్జెట్ నిర్మాణానికి ప్రణాళిక

అప్పటికే సత్తుపల్లి ఏరియాలో బొగ్గు గనుల తవ్వకం సింగరేణికి పైసా విడుపు వ్యవహారంగా ఉంది. అక్కడి రాజకీయ నాయకులు, స్థానికులు ప్రతి అంశంలో వ్యతిరేకిస్తూ మామూళ్ల రాజీ కి తెర లేపారు. దీంతో సత్తుపల్లి వ్యవహారమంతా ఎంతో ఖర్చుతో కూడుకున్న పని అని సింగరేణి యాజమాన్యం ఓ భావనలో ఉంది. దాంతోపాటు బొగ్గు రవాణా కే 700 కోట్లు పెట్టి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రైల్వే లైన్ కు ఓ చిన్న కొండ అడ్డుందని ఓసి వద్ద ఉన్న లోడింగ్ పాయింట్ కు చేరువగా ఈ లైన్ ను చేర్చలేకపోయారు. ఇదే అదునుగా భావించిన ఓ అధికారుల వర్గం భారీ బడ్జెట్ ప్రణాళికకు శ్రీకారం చుట్టినట్టు తెలుస్తోంది. సినిమా పేరు జేవిఆర్ఓసి సిహెచ్ పి గా ఖరారు చేసి. సబ్ టైటిల్ గా బెల్టు పై నాలుగు కిలోమీటర్ల ప్రయాణం అని ఫైనల్ చేశారు. దీని ప్రొడక్షన్ బాధ్యతలు సమంత కన్స్ట్రక్షన్ వాళ్లు తీసుకోగా.. నిర్మాత ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి. దర్శకులుగా పలువురు (సివిల్, పర్చేస్, కన్స్ట్రక్షన్ బాధ్యులు) సంయుక్తంగా వ్యవహరించారు. ఇంతటి భారీ బడ్జెట్ జాతీయస్థాయి నిర్మాణంలో దర్శకులు, ప్రొడక్షన్ వాళ్లు విపరీతంగా లాభపడగా.. నిర్మాణ సంస్థ సింగరేణి మాత్రం ఇప్పటికీ మూల్యం చెల్లించుకుంటూనే ఉంది.

# కన్నుల పండుగగా నవభారత్ పాఠశాల వార్షికోత్సవం





**పాల్వంచ, జనవారి 28(ప్రజా జ్యోతి ):**

పాల్వంచ పట్టణ పరిధిలోని నవభారత్ పాఠశాల 45 వ వార్షికోత్సవ వేడుకలు స్థానిక నవనగర్ లోని నవకళా భారతిలో సోమవారం సాయంత్రము అంగరంగ వైభవంగా జరిగాయి, ఈ నవ కళోత్సవ్ కు ముఖ్య అతిథిగా ప్రొఫెసర్,వి.కామాక్షి ప్రసాద్ డైరెక్టర్,రీసెర్చ్ & డెవలప్మెంట్ సెల్ జె.ఎన్.టి.యు. హైదరాబాద్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. తదుపరి పాఠశాల కరెస్పాండంట్ ఎం. జి. ఎం.ప్రసాద్ గారు ప్రారంభ ఉపన్యాసం చేశారు.ప్రిన్సిపల్ యం.వి శ్రీనివాస్ రెడ్డి పాఠశాల వార్షిక నివేదికను సమర్పించారు,అనంతరం ముఖ్య అతిధి మాట్లాడుతూ భద్రాచలం రాముడు పుణ్య క్షేత్రం కి సమీపంలో ఉన్న ఈ పాఠశాల ఈ జిల్లా కే పరిమితం కాకుండా ఈ పాఠశాల విద్యార్థుల ప్రతిభ పాటవలు జాతీయ స్థాయి కి పరిచయం చేశారుని,ముఖ్యం గా విద్యార్థి పాఠశాల వయసులో విద్య తో పాటు నైతిక విలువలు, స్వీయ క్రమశిక్షణ ముఖ్యం అని 1800 మంది విద్యార్థులు ఉన్న ఈ పాఠశాల విద్యార్థుల ను ప్రపంచానికి ధీటుగా తయారు చేస్తున్న నవ భరత్ పాఠశాల ఉపాధ్యాయ బృందం ని ప్రశంసఇంచారు,విద్యార్థి దశలోనే ఆలోచనలను,ప్రణాళికలను సంసిద్ధం చేసుకోవాలని,వారికి తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల ప్రోత్సాహం ఎంతో అవసరం అని సూచించారు,ఈ విద్యా సంవత్సరం నవభారత్ పాఠశాల నుండి అత్యధికంగా అన్ని రంగాలలో జాతీయ స్థాయికి ఎదిగారు అని,వీరికి సహకరించిన పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు తల్లిదండ్రుల సహకారం గర్వింపదగినదని కొనియాడారు. తదుపరి చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా భూమాత ధరవాహిక ,దేశభక్తి నృత్యం, సీనియర్ బాలిక లు ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి,బోర్డు పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో, నవ భారత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి పి. జ్యోతి పాల్గొన్నారు,ఈ కార్యక్రమానికి పాఠశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి ఎ.శ్రీదేవి గారు సమన్వయకర్తగా వ్యవహరించారు.

## ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గం రైతులకు గోదావరి జలాలు అందించాలి




**ఇల్లందు, జనవరి 28, ప్రజాజ్యోతి:**

ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గం రైతులకు గోదావరి జలాలు అందించాలని అఖిలపక్షం రైతు సంఘాల నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు నీళ్ల కోసం ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని కలిసినట్లు తెలిపారు. సీతారాం ప్రాజెక్టు మొదటి దశను విస్మరించి రెండవ దశను ప్రభుత్వం చేపట్టి ప్రాజెక్టు ఉద్దేశాన్ని నీరు గార్చారని ఆరోపించారు. ద్వంద విధానాలు పాటించి నాటి ముఖ్యమంత్రి స్వయంగా రోళ్లపాడు రుక్మతండ మధ్యలో పెద్ద సభ పెట్టి అట్టహాసంగా జరిపిన కార్యక్రమాన్ని నాటి మంత్రుల దుష్ట సంకల్పంతో ఈ ప్రాజెక్టు మొదటి దశను నిలుపుదల చేసి వారి ఇష్టానుసారంగా డిజైన్లు మార్చుకోని అశ్వారావుపేట మీదుగా తీసుకెళ్లి ఆంధ్రలో కలిపారని విమర్శించారు. ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్, వైరా నియోజకవర్గాలకు చెందిన చిన్న, సన్నకారు రైతాంగానికి అవసరమయ్యే ఈ ప్రాజెక్టును కుట్ర కుతంత్రాలతో నిలిపివేయడాన్ని నిరసిస్తూ నియోజకవర్గంలోని రాజకీయ పార్టీలు రైతు సంఘాలు అఖిలపక్షంగా ఏర్పడి స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రులను కలిసి వినతిపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈనెల 27న ఈ సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని కలిసి ఈ ప్రాజెక్టు స్థితిగతులు, జరిగిన లోపాలను గత ప్రభుత్వ తప్పిదాలను వినతి పత్రం ద్వారా వివరించడం జరిగిందన్నారు. ఆ మేరకు ఈ ప్రాజెక్టు స్థితిగతులు, ఇబ్బందులను నిర్మాణానికి సంబంధించి యంత్రాంగానికి సమగ్ర నివేదిక పంపాలని ఆదేశించినట్లు తెలిపారు. అఖిలపక్ష బృందం ప్రభుత్వానికి సీతారామ ప్రాజెక్టు అవశ్యకత, జరిగిన లోటు పాట్లను గత ప్రభుత్వంలో చేసిన ప్రాజెక్టు డిజైన్ అలాట్మెంట్ ను పూర్తి చేయాలని కోరినట్లు పేర్కొన్నారు. బయ్యారం పెద్ద చెరువులోకి నీళ్లు అందించడం రోళ్ళపాడు రూప్లతండ చెరువును పెద్ద రిజర్వాయర్ గా ఏర్పాటు చేసి మారుమూలలో ఉన్న గుండాల లాంటి ప్రాంతానికి కూడా నీరు అందించవచ్చని, అదే విధంగా తులారం ప్రాజెక్టు స్థాయిని పెంచి దానికి నీరు సరఫరా చేయడం ద్వారా మహబూబాబాద్, డోర్నకల్ ప్రాంతాల్లోని పలు గ్రామాలకుసీతారామ ప్రాజెక్టు నీరు అందించవచ్చని తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో అఖిలపక్ష నాయకులు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, గోపగాని శంకర్ రావు తాళ్లూరి కృష్ణ, క్లింట్ రోజ్, బండారి మోహన్ రావు, మాజీ వైస్ చైర్మన్ భాస శ్రీనివాస్, షేక్ యాకుబ్ షావలి, మన్యం మోహన్ రావు,షేక్ వలీ, బియ్యాని కాంతారావు, కొత్తపల్లి సాంబమూర్తి, బజార్ అంజన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## (యూపిస్)కి వ్యతిరేఖంగా మార్చ్ 2 న ఛలో హైదరాబాద్





**పాల్వంచ, జనవారి 28(ప్రజా జ్యోతి ):**

ఇటీవల కేంద్ర ప్రభుత్వం కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీస్ ) స్థానంలో యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్(అప్స్)ని ప్రవేశపెడుతున్నామని ఇది ఏప్రిల్ ఫస్ట్ నుంచి అమల్లోకి వస్తుందని గెజిట్ ని జారీ చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకున్న ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఈరోజు టి ఎస్ సి పి ఎస్ సి యు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం జారీచేసిన యుపిఎస్ గెజిట్ పత్రాలను అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మరియు అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఉద్యోగ ఉపాధ్యాయిలు దగ్ధం చేయటం జరిగింది,తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ పిలుపుమేరకు ఈరోజు టి ఎస్ సి పి ఎస్ సి యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తుక్కాని శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా యుపిఎస్ గెజిట్ పత్రాలను దగ్ధం చేసే కార్యక్రమం చేయటం జరిగింది,ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షుడు తూక్కాని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 2004 నుండి ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు అమలుపరుస్తున్న సిపిఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ టి ఎస్ సి పి ఎస్ పి యు ఆధ్వర్యంలో గత 8 సంవత్సరాలుగా అనేక పోరాటాలు చేసిన ఫలితంగా ప్రభుత్వ ఉద్యోగులకు డెత్ కం రిటైర్మెంట్ గ్రాడ్యుటి మరియు ఫ్యామిలీ పెన్షన్ ని సాధించి రిటైర్మెంట్ పెన్షన్ కూడా సాధించాల్సిన క్రమంలో కేంద్ర ప్రభుత్వం కొత్తగా యూపీఎస్ విధానాన్ని అమలుపరుస్తుందడం చాలా శోచనీయం దీన్ని తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు అందరూ వ్యతిరేకిస్తూ ఈరోజు నిరసన కార్యక్రమాలు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ఎలక్షన్స్ ముందు మాట ఇచ్చి మ్యానిఫెస్టోలో పెట్టిన మాదిరిగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి అంతేకానీ మళ్లీ యుపిఎస్ ని అమలుపరిచే విధంగా చర్యలు తీసుకోవద్దని గట్టిగా డిమాండ్ చేశారు, తెలంగాణ రాష్ట్రంలో యుపిఎస్ ని అమలుపరిచినట్లయితే ఉద్యమాన్ని మరింత తీవ్రం చేస్తామని రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యు పి ఎస్ ను వ్యతిరేకిస్తూ ట్స్పీసేయు ఆధ్వర్యంలో మార్చ్ రెండో తారీఖున వేలాదిమంది సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులతో చలో హైదరాబాద్ ప్రోగ్రాం చేపడుతున్నట్లు చెప్పారు,ఈ నిరసన కార్యక్రమంలో ట్స్పీసేయు భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి సరిజ్ఞాని రాజశేఖర్ జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి పాల్వంచ ఇంచార్జ్ రామకృష్ణ జిల్లా బాధ్యులు రఘురాం నరసింహారావు చిరంజీవి వెంకటేశ్వర్లు తో పాటు అనేకమంది సిపిఎస్ ఉద్యోగులు ఉపాధ్యాయ మిత్రులు పాల్గొన్నారు.

## సిఎం చిత్రపటానికి పాల అభిషేకం



**టేకులపల్లి, జనవరి28, ప్రజాజ్యోతి :**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు రైతు భరోసా పథకాన్ని అమలు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం మండలంలోనిఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు రైతులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య సీఎం చిత్రపటానికి ఘనంగా పాలాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు భరోసా పథకం ద్వారా ఎకరాకు 12000/– చొప్పున రైతుల అకౌంట్లలో మొదటి విడతగా 6000/– ఆరు వేల రూపాయలు జమచేసిన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం రైతు సోదరులందరికీ స్వీట్లను ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య తినిపించారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్ ,మండల అధ్యక్షులు దేవా నాయక్ ,మండల నాయకులు ఇస్లావత్ రెడ్యా నాయక్,ఈది గణేష్,చంధర్సింగ్,పోశాలు,సర్దార్, బానోత్ రవి,భద్రు, ఈశ్వర్,మూడ్ గణేష్, మంగీలాల్, లక్ష్మయ్య,మచ్చా సుధాకర్, బండ్ల రజినీ,సరిత, చంద్రకళ, రజియా, సురేందర్,శివాజీ, హనుమంతు, మురళీ, రవీందర్ సింగ్,బొడ్డు అశోక్, నరసింహారావు,అనిల్, రైతు సోదరులు,పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ వర్కర్స్ మహాసభలు జయప్రదం చేయండి

### గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా జిల్లా కార్యదర్శి గోపాలరావు పిలుపు



**జూలూరుపాడు, జనవరి 28 (ప్రజా జ్యోతి )**

ఫిబ్రవరి 2న పాల్వంచ లో జరుగుతున్న తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ జిల్లా 2 వ మహాసభలను జయప్రదం చెయ్యాలని టి యు సి ఐ అనుబంధ టిపిజిపిడబ్ల్యూయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎదుల పురం గోపాలరావు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో గోపాల రావు మాట్లాడుతూ రాష్ట్రం లోని 12,769 గ్రామపంచాయతీల్లో 60 వేలమంది కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు. 2021 సంవత్సరం పిఆర్సీ నివేదికప్రకారం అన్నిరంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు ముప్పై శాతం పిటిమెంట్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం జీఓ నంబర్ 60 ను విడుదల చేసిందని గోపాలరావు తెలిపారు.రాష్ట్రంలో మున్సిపాలిటీలలో విధులు నిర్వహిస్తున్న నైపుణ్యం కలిగిన వారికి 24,500, సెమి,అన్ స్కిల్డ్ పారిశుధ్య కార్మికులకు (22,100),(18000 )వేత నాలను అమలు చేసారని వెల్లడిం చారు. గ్రామ పంచాయితీల్లో జీవో 60 అమలు చేయం పోవడంతో నెలకు 9,500 రూపాయల తక్కువ వేతనం ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులను విస్మరించడంతో తగిన బుద్ధి చెప్పారని, నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు పని భద్రత కల్పించాలని న్యాయమైన వేతనాలను అందించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ వర్కర్స్ సమస్యల సాధన కోసం ఫిబ్రవరి 2 న పాల్వంచ కేంద్రంలో జిల్లా మహా సభలను జరుపుతున్నామని గోపాలరావు తెలిపారు.ఈ మహాసభలకు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం,టి యు సి ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మధుసూదన్ రెడ్డి యాకుబ్ షావలి,హాజరౌతారన్నారు.తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభల లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని గోపాలరావు పారిశుధ్య కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాజశేఖర్, రాయల సిద్దు, తెల్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లి మండల సమస్యలు పరిష్కరించాలి



**ఇల్లందు, జనవరి 28, ప్రజాజ్యోతి:**

ఇల్లందు నియోజకవర్గంలోని కామేపల్లి మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మంగళవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా చూడాలన్నారు. మండలంలో పేరుకుపోయిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు.

## త్రిషకు అభినందనల వెల్లువ

**– భద్రాచలంలో మోటార్ సైకిల్ ర్యాలి**




**భద్రాచలం టౌన్, జనవరి 28(ప్రజాజ్యోతి ):**

వరల్డ్ కప్ అండర్ –19 క్రికెట్ టోర్నమెంట్ లో భద్రాచలం పట్టణానికి చెందిన గొంగడి త్రిష మెరుపు వేగంతో సెంచరీ చేసి వరల్డ్ రికార్డు సొంతం చేసుకున్న నేపథ్యంలో భద్రాచలం పట్టణ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. త్రిష చాటిన ప్రతిభతో హర్షాతిరేకాలు చేసి,నెహ్రూ కప్ క్రికెట్ ఆర్గనైజర్స్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం భారీ మోటార్ సైకిల్ ర్యాలీ జరిపి త్రిష కు తమ సంఘీభావాన్ని తెలిపారు. స్థానిక క్రికెట్ గ్రౌండ్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ మార్కెట్ సెంటర్, అంబేద్కర్ సెంటర్, యూబీ సెంటర్, రామాలయం రోడ్డు మీదుగా సాగింది. జయహో త్రిష అంటూ క్రికెట్ అభిమానులు ఈ సందర్భంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. భద్రాచలం పట్టణానికి చెందిన గొంగడి త్రిష ప్రపంచ స్థాయిలో తన ప్రతిభ చాటటం భద్రాచలానికే గర్వకారణం అని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి, సీనియర్ క్రికెటర్ బుడగం శ్రీనివాస్, కొండరెడ్ల సంఘం వ్యవస్థాపకులు ముర్ల రమేష్, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వ రరావు, నెహ్రూ కప్ కన్వీనర్ ఎస్ కే సలీం, కోశాధికారి కుంచాల సదానందం (సిద్దు సభ్యులు పూనేం ప్రదీప్ కుమార్, రేపాక రామారావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు సరెళ్ల నరేష్, దొడ్డిపట్ల కోటేశ్వరరావు, స్పెసీ రామకృష్ణారెడ్డి, బలుసు సతీష్, ఉడతా రమేష్, క్రికెటర్స్ ఆనంద్ పాల్, ప్రవీణ్, ప్రసాద్, గూటాల శ్రీనివాస్, మదర్ తెరిసా బ్లడ్ డోనర్స్ మురళి తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**టేకులపల్లి, జనవరి 28, ప్రజాజ్యోతి :**



మండలంలోని సంపత్ నగర్ పరిధిలో ఉన్నటువంటి వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఫారెస్ట్ డిఆర్ఓ రామకృష్ణ తెలిపారు. ముర్రేడు వాగులో విశ్వసనీయమైన సమాచారం మేరకు మంగళవారం ఉదయం 9గంటల సమయంలో ముర్రే డు వాగులోంచి ట్రాక్టర్ ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక లోడ్ చేసి సంపత్ నగర్ కు తరలిస్తుండగా ఇసుక ట్రాక్టర్ ఆపి డ్రైవర్‌ను విచారించగా అనుమతి పత్రాలు చూపించలేదు. దీంతో ఫారెస్ట్ అధికారి ట్రాక్టర్‌ను స్వా ధీనం చేసుకున్నారు. ట్రాక్టర్ డ్రైవర్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోనున్నట్లు ఫా రెస్ట్ డిఆర్ఓ రామకృష్ణ తెలిపారు. ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# టిఎన్టియుసితోనే కార్మికుల అభివృద్ధి

**బూర్గంపహాడ్,జనవరి28 (ప్రజా జ్యోతి ):**




టిఎన్టియుసి మిత్రపక్షాలతోనే కార్మికుల అభివృద్ధి సాధ్యమని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కిన నరసింహులు పేర్కొన్నారు. ఈనెల 31న జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో టిఎన్టియుసి విజయాన్ని ఎవరు ఆపలేరని పేర్కొన్నారు. ఐటీసీ కర్మాగారం గేటు ఎదుట సోమవారం రాత్రి నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. టీఎన్ టీయూసీ నాయకులకు కార్మికుల సమస్యల మీద పూర్తి అవగాహన ఉందన్నారు. అందరికీ ఆమోదయోగ్యమైన ఒప్పందాలు చేసిన ఘనత తమదే అన్నారు. టీఎన్టీయూసీని అధిక మెజారిటీతో గెలిపించి కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. టీఎన్టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎంకే బోస్ మాట్లాడుతూ.. కార్మికులతో పాటు వారి కుటుంబసభ్యుల అభ్యున్నతే తమ ధ్యేయమన్నారు. మంచి. మెడికల్ స్కీమ్ తో పాటు ఉత్తమ రిటైర్మెంటు బెనిఫిట్లు అందించామన్నారు. టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ.. డిపెండెంట్ స్కీమ్ ప్రవేశపెట్టి కార్మికులకు మేలు చేశామని వివరించారు. కార్మికుల సమస్యలపై అవగాహన ఉన్న నాయకత్వాన్ని గెలిపించాలన్నారు. ఐటీసీ టీఎన్టీయూసీ అధ్యక్షుడు కనకమేడల హరిప్రసాద్ మాట్లాడుతూ... తాము నూతన పథకాలు ప్రవేశపెడతుంటే ఇతర సంఘాలు వాటికి కోత పెడుతున్నాయన్నారు. తమను అధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశానికి ముందు భద్రాచలం నుంచి సారపాక వరకు ద్విచక్ర వాహనాలతో భారీగా ప్రదర్శన చేపట్టారు. సమావేశం అనంతరం ఎన్నికల మ్యానిఫెస్టోను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో వి.రత్నాకర్రావు, ఎం.ప్రసాద్, గల్లా నాగభూషయ్య, చావా మహేశ్వరరావు, కూరపాటి శ్రీనివాసరావు, ఎండీ. అజీజ్, వేణు, వట్టం నారాయణదొర, వాసిరెడ్డి చలపతి, కొడాలి శ్రీనివాసన్ పాల్గొన్నారు.

## గద్దర్ పై కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు హేయనీయం

**దమ్మపేట, జనవరి28(ప్రజాజ్యోతి ) ;**



ప్రజా గాయకుడు,తెలంగాణ ఉద్యమ వేగుచుక్క గద్దర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకోని, గద్దర్ కుటుంభ సభ్యులకు,అభిమానులకు సంజయ్ క్షమాపణలు చెప్పి, ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాక రమేష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గద్దర్ 1969 నుండి తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాలుపంచుకోని, తన గళంతో బడుగు,బలహీన వర్గాలను మేల్కోల్పిన వినూత్న శైలి కళాకారుడని అన్నారు. తెలంగాణ ప్రజా కవి అయిన గద్దర్ తెలంగాణ ప్రజల నైతిక విలువలను కాపాడుటకు బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలబడి అనేక ఉద్యమ పోరాటాలలో భాగస్వామి గా ఉంటూ, సామాన్యమైన వస్త్రధారణ తో చేతిలో కర్ర చేతబూని, దానికి ఎర్రని జెండా కట్టుకొని పాల్గొన్నటువంటి పోరాటాలు బండి సంజయ్ కు కనబడలేదా అని రమేష్ ప్రశ్నించారు. కుటుంబ నియంత్రణ , పారిశుధ్యం వంటి అనేక సామాజిక విషయాల గురించి బుర్రకథల రూపంలో ప్రచారం చేస్తూ రాష్ట్ర ప్రజలకు గద్దర్ అవగాహన కల్పించిన దృశ్యాలు కేంద్ర ప్రభుత్వానికి కనబడలేదని,ఆయన కు కమ్యూనిస్టు అన్న ముద్ర వేసి పద్మ అవార్డు లు ఇవ్వలేదని కేంద్రమంత్రి మాట్లాడటం విడ్డూరంగా ఉందని కాక రమేష్ విమర్శించారు. ఇటువంటి గొప్ప విప్లవకారుడు,తెలంగాణ ఉద్యమ నాయకుడి పట్ల తెలంగాణ ప్రజల ఓట్లతో లోక్ సభ సభ్యుడిగా గెలిచి,కేంద్ర మంత్రి పదవి వంటి ప్రతిష్టాత్మక హోదా లో ఉన్న బండి సంజయ్ లాంటి వ్యక్తి అనుచిత వ్యాఖ్యలు చేయడం ఆయన కు తెలంగాణ సమాజాన్ని హేళన చేయడమే అని రమేష్ తెలిపారు. తెలంగాణ సమాజం పట్ల బిజెపి నాయకుల తీరును మార్చుకోవాలని లేకపోతే సరైన సమయం వచ్చినప్పుడు ప్రజలే వారికి తగిన బుద్ది చెబుతారని కాక రమేష్ ఈ సందర్భంగా తెలియజేశారు.

## ప్రమాదాల నివారణకు నాలుగు రోడ్ల లైన్లు ఏర్పాటుకు కృషి

**బూర్గంపహాడ్ మండలానికి సీతారామ ప్రాజెక్టు నీళ్లు అందించాలి**

**ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకి అందిస్తాం**

**ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం**



**బూర్గంపహాడ్, జనవరి28(ప్రజా జ్యోతి ):**

బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక పట్టణం నుండి ఏటూరు నాగారం వరకు ఉన్న రహదారి నిత్యం ప్రమాదాలు భారీగా పడుతుందని ప్రమాదాలు నివారణకు నాలుగు లైన్ల రహదారి ఏర్పాటుకు ప్రభుత్వ మంత్రులతో మాట్లాడి నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని టీజేఎస్ వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. మంగళవారం సారపాక పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఈనెల 26 నుండి అమలు చేసిన నాలుగు సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు కావాలని అందుకు పూర్తి సహకారం ఇస్తామన్నారు. సాదా బైనామ, అటవీ భూముల పై కూడా త్వరలో పట్టాలు అందించాలని సంబంధిత శాఖ మంత్రిని కలిసి వినతి పత్రం అందిస్తామన్నారు. భద్రాచలంలో ఐదు గ్రామపంచాయతీలు కలిపేందుకు పలుమార్లు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడటం జరిగిందని తిరిగి మళ్లీ ప్రభుత్వం తో చర్చలు జరుపుతామన్నారు. సీతారామ ప్రాజెక్టు నుండి విడుదలయ్యే నీళ్లు బూర్గంపాడు మండలానికి సాగుకు అందించేందుకు కృషి చేస్తామని అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి వలస గిరిజనులకు కులం సర్టిఫికెట్లు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఐటిసి ట్రేడ్ యూనియన్ ఎన్నికల్లో తన మద్దతు ఐఎన్టీయూసీ యూనియన్ ఉంటుందన్నారు. పోలవరం ముంపు వలన అటు భద్రాచలం , బూర్గంపాడు, అశ్వాపురం, మణుగూరు లోని ప్రాంతాలు ముంపుకు గురికాకుండా చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వంతో సంప్రదిస్తామన్నారు. గోదావరి ముంపు పై శాశ్వత పరిష్కారం చూపించేందుకు తన గొంతును వినిపిస్తానన్నారు. నియోజకవర్గ అభివృద్ధి విషయంలో పలు సమస్యలను తన మిత్ర బృందంతో నివేదిక తయారు చేయించి సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరిస్తానని తెలిపారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు సిద్ధులు , ఐ ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు మారం వెంకటేష్ రెడ్డి,టీజేఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు మూల నాగిరెడ్డి, పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న ఎమ్మెల్సీ

**భద్రాచలం, జనవరి 28 (ప్రజాజ్యోతి ):**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో స్వామివారిని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ మంగళవారం దర్శించుకున్నారు. తొలుత ఆయనకు ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ధ్వజ స్తంభానికి పూజలు నిర్వహించి గర్భగుడిలో స్వామివారిని దర్శించుకోగా అర్చకులు పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఉప ఆలయాలైన శ్రీలక్ష్మీతాయారు, శ్రీ అభయాంజనేయస్వామి ఆలయాలను సందర్శించి పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఆలయ విశిష్టతను కోదండరామ్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.



# కార్మికుల సంక్షేమం పట్ల పోరాడేది ఐఎన్ టియుసి

### తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్

*సారపాక జనవరి 28 ప్రజా జ్యోతి*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గం సారపాక ఐటిసి టి సి పి ఎస్ పి డి పేపర్ బోర్డులో ఐ ఎన్ టి యు సి ఈ 232 యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ శ్రీ జనక్ ప్రసాద్ హాజరయ్యారు. పేపర్ బోర్డు గుర్తింపు ఎన్నికల సంఘం ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద కార్మిక సంఘంగా ఐ ఎన్ టి యు సి ఉందని యూనియన్ లో








అత్యంత అనుభవం యూనియన్ నాయకులు ఉన్నారని తెలిపారు. కార్మికుల సంక్షేమం పట్ల పోరా నిరంతర వారి సమస్యలపై పోరాడుతామన్నారు.స్థానిక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు సహాయ సహకారాలు ఉన్న సంఘంగా గుర్తింపు ఉందని తెలిపారు.

31వ తేదీన జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్మికుడు త్రాసు గుర్తుకే ఓటు వేసి కార్మికులను కోరా రు. కార్మికులకు ఏ ఇబ్బంది వచ్చినా వారి పట్ల పోరాడేది ఐ ఎన్ టి యు సి మాత్రమేనని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి నాయకు లు ఆర్డీ చంద్ర శేఖర్, నరసింహ రెడ్డి, త్యాగరాజన్, వికాస్ కుమార్ , ఆల్బ ర్ట్,రజాక్, కృష్ణం రాజు తో పాటు సిం గరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రామయ్యకు ఆభరణాలు బహుకరణ







*భద్రాచలం, జనవరి 28 (ప్రజాజ్యోతి):*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో స్వామివారికి, అమ్మవారికి దాతలు మంగళవారం బంగారు ఆభరణాలు బహుకరించారు. హైదరాబాద్ కు చెందిన సుదర్శనరెడ్డి, అరుంధతి దంపతులు శ్రీసీతారామచంద్రస్వామివార్లకు రూ.5లక్షల విలువైన కాసులపేరు, గొలుసు, పచ్చరాయి(బంగారు ఆభరణాలు) వితరణగా అందజేశారు. వీటిని ఆలయ అధికారులకు దంపతులు అందజేశారు. అదేవిధంగా సింహాచలానికి చెందిన రామకుమార్ రూ.1.18 లక్షల విలువైన నాలుగు బంగారు గాజులను వితరణ చేశారు. వీరికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్, ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో జల ప్రసాద వితరణ

*ఇల్లందు, జనవరి 28, ప్రజాజ్యోతి:*

144 ఏళ్ళ తర్వాత 45 రోజుల పాటు జరిగే ప్రపంచంలోనే అతి పెద్ద కుంభమేళ భారతదేశంలోని ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో అలహాబాద్, ప్రయాగ్ రాజ్ జిల్లాలోని గంగ, యమున, సరస్వతి నదుల త్రివేణి సంగమం వద్ద జరుగుతున్న కుంభమేళ నుండి తెచ్చిన జల ప్రసాదాన్ని మంగళవారం ఇల్లందు వాసవి క్లబ్, ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో భక్తులకు ఉమా గణపతి ఆలయంలో సుమారు 2 వేల ప్యాకెట్లను వితరణగా అందజేశారు. ఇల్లందులోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు బోనగిరి రవి కిరణ్, ప్రధాన కార్యదర్శి కటకం సత్యేంద్ర కుమార్, కోశాధికారి తీర్థాల నాగరాజు, ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ అర్వపల్లి రాధాకృష్ణ, జోన్ చైర్మన్-2, డిస్ట్రిక్ట్ వి 106 ఏ పుల్లూరు సతీష్ కుమార్, అనుబాబు, వాసవి క్లబ్ కార్యవర్గ సభ్యులు బోనగిరి రమేష్, కటకం ప్రసాద్ రావు, ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగ ప్రధాన కార్యదర్శి అర్వపల్లి విజయలక్ష్మి, ఉపాధ్యక్షులు కటకం అలేఖ్య, కార్యవర్గ సభ్యులు బోనగిరి కల్పన, యెలుగురి ధనలక్ష్మి, పల్లెర్ల విగ్నేశ్వరి, నరేంద్రుల మానస, గౌరిశెట్టి నందిని, మొదడుగు సత్యవతి, వ్యామసాని పావని, కొత్తగుండ్ల భాస్కర రావు, చారు గుండ్ల జగ్గయ్య, పుల్లకండం సుబ్బా రావు తదితరులు పాల్గొన్నారు.




## ఆర్ సిహెచ్ పి కార్మికుల సమస్యలపై డివైసి కరిముల్లాకు వినతి

*రుద్రంపూర్ సింగరేణి, 28 జనవరి ప్రజా జ్యోతి :*

కొత్తగూడెం ఐ ఎన్ టి యు సి ఫిట్ సెక్రటరీ శంకర్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్ సిహెచ్ పి కార్మికుల సమస్యలపై ఆర్ సి హెచ్ పి డివైసి కరిముల్లా కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు డస్ట్ ప్రాబ్లం ఎక్కువ ఉండటం వల్ల కార్మికులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ప్రతి షిఫ్ట్ నందు ట్యాంకర్ తో వాటర్ కొట్టించాలని, ఫస్ట్ ఎయిడ్ కిట్ కూడా లేదని వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. త్రాగునీటి సమస్య, వాంకోర్టు, యూనిఫామ్ ల సమస్యలు , అదే విధంగా టెక్నీషియన్స్ తక్కువగా ఉండటం వల్ల టెక్నీషియన్స్ ని వచ్చే విధంగా చూడాలని చెప్పారు. క్యాంటీన్ ఫెసిలిటీ మెరుగుపరచాలని కోరడం జరిగింది. డివైసి కరిముల్లా ఇందుకు సానుకూలంగా స్పందిస్తూ జిఎం షాలెం రాజు దృష్టికి తీసుకెళ్తామని , త్వరగా పూర్తయ్యే విధంగా చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్, చీఫ్ ఆర్గనైజ్ సెక్రెటరీ గౌస్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ కృష్ణమోహన్ , నాయకులు కార్యకర్తలు డిఎల్ఆర్ సోదరులు సోదరీమణులు పాల్గొన్నారు.



## ఖాజా గౌస్ కు ఘన సన్మానం





*ఇల్లందు, జనవరి 28, ప్రజాజ్యోతి:*

ఢిల్లీలో జరుగు అసెంబ్లీ ఎన్నికల కో అబ్జర్వర్ గా నియమితులైన ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ కార్యదర్శి, ఆల్ ఇండియా అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ (కెకెసి) రాష్ట్ర ఉపాధ్యక్షుడు యండి ఖాజా గౌస్ మోహినుద్దీన్ కు మంగళవారం భద్రాచలంలో తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్, భద్రాద్రి డిసిసి అధ్యక్షుడు పోదెం వీరయ్య శాలువాతో ఘనంగా సన్మానించారు. అదేవిదంగా కొత్తగూడెంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నయీమ్ ఖురేషి ఘన సన్మానం చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని సూచించారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం నిరంతరం కృషి చేస్తానని ఖాజా గౌస్ మోహినుద్దీన్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటేనే అన్ని వర్గాలకు ఉపయోగపడే అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మహమూద్ ఖాన్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పార్ట్ టైం ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ ఇవ్వాలి

### ప్రొఫెసర్ కోదండ రాంకు గురుకుల బోధకులు వినతి పత్రం



*భద్రాచలం టౌన్, జనవరి 28(ప్రజాజ్యోతి ):*

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన గురుకులాల్లో పనిచేస్తున్న పార్ట్ టైం ఉపాధ్యాయులకు మినిమం టైమ్స్ స్కేల్ ఇచ్చి, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని భద్రాచలం గిరిజన గురుకుల టీచర్స్, లెక్చరర్స్ మంగళవారం భద్రాచలం వచ్చిన ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరామ్ కి వినతి పత్రం అందజేశారు. గిరిజన గురుకులాల్లో దాదాపు 90 శాతం మంది గిరిజన ఉపాధ్యాయులు, లెక్చరర్స్ పనిచేస్తున్నారని, 20 ఏళ్లుగా సేవలందిస్తున్న ఉద్యోగ భద్రత కల్పించలేదని వారు వాపోయారు. సమాన పనికి సమాన వేతనం లభించడం లేదని తక్షణమే మినిమం టైమ్ స్కేల్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ ని వారు కోరారు. పేరుకే పార్ట్ టైం ఉద్యోగం అని, పూర్తిస్థాయిలో విధులు నిర్వహిస్తున్నప్పటికీ గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని,ఇకనైనా తమకు ఉద్యోగ భద్రత కల్పించి, 12 నెలల వేతనం ఇచ్చి ఆదుకోవాలని కోరారు.ఈ సందర్భంగా స్పందించిన ఎమ్మెల్సీ కోదండరాం ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి తో చర్చిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన గురుకులాల పార్ట్ టైం ఉద్యోగుల నాయకులు దేవన్ బాబు, జివిఎల్, రాంబాబు, వీరభద్రం తోటమల్ల బాలయోగి, సరోజిని, హేమలత, వసుమతి, రాజేశ్వరి, శిరీష, లీల, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం



**భద్రాచలం, జనవరి 28 (ప్రజాజ్యోతి ):**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో మంగళవారం సీతారాములకు అర్చకులు నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. గాలిగోపురానికి అభిముఖంగా ఉన్న ఆంజనేయస్వామివారికి ఉదయం పంచామృతాభిషేకం చేసి తమలపాకులు, సింధూరంతో పూజలు చేశారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు.

# ఫిబ్రవరి 5వ తేదీ నుంచి క్రికెట్ టోర్నీ

**టేకులపల్లి, జనవరి 28,(ప్రజాజ్యోతి :**

ఫిబ్రవరి 5 నుంచి వెంకట్యాతండా ప్రీమియర్ లీగ్ సీజన్ –1 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు షేక్ ఇంతియాజ్, అంగోత్ చందులాల్, భూక్యా రాజేష్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 29 నుంచి ఫిబ్రవరి 2 వరకు ఎంట్రీ ఫీజులు అందజేయాలని తెలిపారు. ప్రతి టీం కు ఎంట్రీ ఫీజు రూ.2 వెలు చెల్లించి వారి టీం పేర్లు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఫిబ్రవరి 3 న డ్రా ఉంటుందని అలాగే విజేతలకు మొదటి బహుమతి రూ.20 వేలు, ద్వితీయ బహుమతి రూ.15 వేలు అందజేస్తామని, టేకులపల్లి మండలానికి చెందిన క్రీడాకారులు మాత్రమే పాల్గొనాలని ఒక నియమాన్ని కి టోర్నమెంట్ లో పెట్టడం జరుగుతుంది. మ్యాచ్లో అంపైర్ది తుది నిర్ణయం గా నిర్ణయించబడుతుంది అని వారు తెలిపారు.ప్రతి మ్యాచ్ కి మన్ ఆఫ్ ది మ్యాచ్ ప్లేయర్ కి ఇవ్వడం జరుగుతుంది అని వారు తెలిపారు. పూర్తి వివరాల కోసం 9573201091, 9908304671, 8897891420 ఈ నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలని సూచించారు.

# హరినాథ్ బాబు జన్మదిన వేడుకలు



**ఇల్లందు, జనవరి 28, ప్రజాజ్యోతి:**

ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అనుచరుడు, కాంగ్రెస్ యువ నాయకుడు పెద్దినేని హరినాథ్ బాబు జన్మదిన వేడుకలను మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య పెద్దినేని హరినాథ్ బాబుతో కేక్ ను కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయంగా హరినాథ్ బాబు మంచి స్థాయికి చేరుకోవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, ఐఎన్టియుసి ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, నాయకులు పింగళి నరేష్, బొల్లి రాజు, మాలోత్ రాజేష్, రవి నాయక్, సోనీ, వెంకటేష్, అలీ భాయ్, శంకర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మక్కా ప్రత్యేక ప్రార్థనలకు వెళ్లి
# ముస్లిం మహిళ గుండెపోటుతో మృతి

సోక సంద్రమైన కుటుంబ సభ్యులు

**కొత్తగూడెం, జనవరి 28 ప్రజాజ్యోతి:**

ముస్లింలకు అతి పవిత్రమైన ప్రార్థన మందిరమైన సౌదీ అరేబియాలో ఉన్న మక్కాకు ప్రత్యేక ప్రార్థన చేసేందుకు వెళ్లి కొత్తగూడెం రామవరం నెహ్రూ బస్తి ప్రాంతానికి చెందిన జైబున్నిసా బేగం (64) గుండెపోటుతో మృతి చెందింది. ఆమె మరణ వార్త విన్న రామవరం లో ని ఆమె కుటుంబ సభ్యులు కన్నీ రు మున్నీరయ్యారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 15న కొత్తగూడెం నుంచి సౌదీ అరేబియాలోని మక్కా కు సందర్శనార్థం ప్రత్యేక ప్రార్థన కోసం (ఉమ్రా)





సుమారు ఐదుగురు మహిళలు వెళ్లారు. ఏ డు రోజులపాటు ప్రార్థన నిమిత్తం మక్కాలో గడిపి అనంతరం ప్రత్యేక ప్రార్థన కోసం మదీనాకి చేరుకున్నారు. మదీనా కి చేరుకోగానే జైబున్నిసా బేగంకు అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడున్న సామాజిక కార్యకర్త కేరళకు చెందిన అబ్దుల్ రఫిక్ హుటాహుటిన సమీపంలోని జైన్ ఆసుపత్రిలో చే ర్చారు. ఆమే చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆ మె మృతి చెందిన సంఘటన అక్కడున్న షరీఫ్ కు సమాచారం ఇవ్వడంతో గ్రూప్ ఆర్గనైజర్ అన్సర్ ఆ లం ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం పట్టణంలోని రామవరంలో ఆమె కుటుంబ సభ్యుల కు స మాచారం అందించారు. జై బున్నిసా బేగం కు టుంబ సభ్యుల అనుమతితో నే ఈనెల 27న సోమవారం మదీ నా ప్రాంతంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఆమె అంత్యక్రియల ప్రసారాలను సెల్ఫోన్ల ద్వారా ఆమె కు టుంబ సభ్యులకు మత పెద్దలు చూ పించారు. ఆమెకు నలుగురు కొడుకులు ఒక కుమార్తె ఉన్నారు. ఒక ముస్లిం కుటుంబంలోని మహిళ ప్రత్యేక ప్రార్థనకు మక్కా కు వెళ్లడం గుండెపోటుతో మృతి చెందడం ఇదంతా దేవుని దీవెనలేనంటూ ముస్లిం మత గురువులు చెప్పుకుంటున్నారు.

# ఇల్లందు మున్సిపాలిటీలో మూడు ఎకరాల భూమి స్వాహా..

**భద్రాద్రికొత్తగూడెం ప్రతినిధి, జనవరి 28 ప్రజాజ్యోతి :**



ఇల్లందు మునిసిపాలిటీలోని 14 నెంబర్ బస్తి 15వ వార్డు సుమారు 3 కరాల భూమి కబ్జాకు గురైంది. ఓ విద్యా సంస్థ అధినేతతో పాటు కొందరు సంయుక్తంగా కలిసి ఈ వ్యవహారం చేసినట్లు తెలుస్తుంది. భూమిని ఆక్రమణ చేయ్యడమే కాకుండా , అందులో అనుమతి లేని బహుళ నిర్మాణాలు సైతం చేస్తున్నారు. ఈ భాగోతమంతా సంబంధిత అధికారుల కళ్ల ఎదుటే జరుగుతున్న ఏం తెలియనట్టు వ్యవహరించడంపై పలు అనుమానాలు కలుగుతున్నాయి. మున్సిపాలిటీ అధికారులు నామ మాత్రంగా ఓ నోటీసు జారీ చేసినా.. ముఖ్య పాత్ర వహించాల్సిన రెవిన్యూ శాఖ మాత్రం రాయబారాలతతో బిజి అయినట్లు సమాచారం. ఈ పుల్ ఎపిసోడ్ లో మధ్యవర్తిత్వానికి మొదటి నుండి కీలకంగా ఉన్న ఇంటిలిజెన్స్ కానిస్టేబుల్ మాత్రం "నన్నె" వ్వరు ఏ'మియ' చేయ్యలేరంటూ సవాల్ విసురుతూ.. పై స్థాయిలో మా అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయంటూ.. ఎంతటి అవినీతికైనా సహకరిస్తానంటూ సంబంధిత అవవినీతిపరులకు హామీ ఇస్తున్నట్లు వినికిడి.

**అధికారుల వ్యవహారంపై అనుమానాలు**

ఇల్లందు మున్సిపాలిటీలోని 609 సర్వే నెంబర్ 14 నెంబర్ బస్తీలో సుమారు 3 ఎకరాల పైచిలుకు ప్రభుత్వ భూమిని ఓ విద్యా సంస్థతో పాటు పలువురు కలిసి కబ్జాకు తెరలేపి నిర్మాణాలు చేపడుతున్నా గత కొంతకాలంగా ఈ వ్యవహారం నడుస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. మాముళ్ల మైకపు మత్తులో కొందరు మునిగి తేలుతుంటే.. పై స్థాయి ఒత్తిడిలో మరి కొందరు చర్యలు తీసుకోవడం లేదు. బాధ్యతాయుతమైన హోదాలో ఉంటూ ఈ తతంగానికి సపోర్ట్ గా నిలుస్తున్న అధికారులు పట్ల ఇల్లందు వాసులు మండి పడుతున్నారు. నిరుపేదలు ఓ చిన్నపాటి గుడిసె వేస్తేనే ఆగమేఘాల పైన విధులు నిర్వహించే అధికారులు మూడు ఎకరాల భూమి కబ్జాకు గురౌతుంటే కంట పడటం లేదా అని ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారంలో అధికారుల తీరుపై పలు అనుమానాలు కలుగుతున్నాయని బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

**మధ్యవర్తి డిమాండ్ మేరకే...**

గడిచిన సంవత్సర కాలంలో ఈ స్థలంలో బహుళ అంతస్తుల నిర్మాణాలు జరుగుతూనే ఉన్నాయి. మొదటిగా నిర్మించుకున్న భవనంలో ఇప్పటికే విద్యా బోధన కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. ఆ భవనాన్ని బూచిగా చూపుతూ మరో రెండు కట్టడాలను భారీ స్థాయిలో నిర్మించేందుకు చర్యలు చేపట్టారు. ఇల్లందు నడిబొడ్డున ప్రభుత్వ స్థలంలో ఇంతటి చోద్యం జరుగుతున్న సంబంధిత అధికారులు మౌనం వహిస్తున్నారు. ఈ పూర్తి వ్యవహారంలో లక్షల రూపాయల డబ్బులు చేతులు మారినట్లు విశ్వసనీయ వర్గాలు తెలుపుతున్నాయి. అయితే ఈ భూ ఆక్రమణ, అనుమతి లేని బహుళ అంతస్తుల అక్రమ నిర్మాణంపై వస్తున్నా వార్త కథనాలు, ఫిర్యాదులకు భయపడి విద్యా సంస్థ అధినేతలు, సంబంధిత అధికారులు కొంత వెనుకడుగు వేసినా మధ్యవర్తిగా వ్యవహరిస్తున్న ఓ ఇంటిలిజెన్స్ కానిస్టేబుల్ డిమాండ్ మేరకే అర్ధరాత్రంగా మందుకు సాగుతున్నట్లు తెలుస్తుంది. మున్సిపాలిటీలో జరుగుతున్న ఈ అనైతిక అంశంపై స్థానిక ప్రజాప్రతినిధి సైతం కన్నెర్ర చేసినట్టు సమాచారం. ఈ కబ్జా భాగోతంలో భారీగా డబ్బులు చేతులు మారినట్టు పలువురు స్థానిక ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసినట్టు వినికిడి. దీంతో ఈ భాగోతంపై దృష్టి సారించాలని సంబంధితద అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్టు తెలుస్తుంది. ఈ అనుమతిలేని నిర్మాణాల కట్టడంపై ఇల్లందు మునిసిపాలిటీ వాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా స్థాయి అధికారులు దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతున్నారు.

**సర్వే చేయిస్తున్నా.. మధు ఆర్ డి ఓ కొత్తగూడెం**



ఇల్లందు మునిసిపాలిటీలోని 15వ వార్డు, సర్వే నెంబర్ 609లో ఉన్న ప్రభుత్వ స్థలం కొంత ఆక్రమణకు గురైందని మాకు ఫిర్యాదులు ఉన్నాయి. ఈ విషయంపై పూర్తిగా విచారణ జరుపుతున్నాం. త్వరలోనే మా అధికారులు అక్కడే సర్వే నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ స్థలాన్ని ఎవరైనా ఆక్రమణకి పాల్పడితే చర్యలు తప్పవు. అందులో ఉన్న కట్టడాన్ని కూడా ఉన్నత స్థాయి ఆదేశాల మేరకు కూల్చి వేస్తాం.